



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం 13, ఫిబ్రవరి 2026

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్
- కౌంటింగ్ ఏర్పాట్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

2 లో..



**ఖమ్మం, సూర్య బ్యూరో :** నిబంధనల ప్రకారం మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పై గురువారం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 5 మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మెష్ ఏర్పాట్లతో, కౌంటింగ్ విధుల అధికారులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పటిష్ట పోలీస్ బందోబస్తుతో, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, ప్రతి కౌంటింగ్ కేంద్రంలో రూట్ మ్యాప్ బోర్డులు ఏర్పాట్లు చేసినట్లు అన్నారు.

మోడి పాలనలో కార్మికులు, కర్షకులకు

# తీరని అన్యాయం

-కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలి
-మోడి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు...
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



2 లో..

## కల్లూరు మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్టమైన చర్యలు : కల్లూరు ఏసీపీ

2 లో..



## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు..

మద్యం దుకాణాలు బంద్ : పోలీస్ కమిషనర్

2 లో..



**ఖమ్మం, సూర్య బ్యూరో** మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు 13వ తేదీ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 దీచీూ విధించినట్లు వెల్లడించారు.

## మణుగూరులో అక్రమ ఫైనాన్స్ మాఫియా

-సామాన్యులను దోచుకుంటున్న వడ్డీ వ్యాపారులు
-అక్రమ చిట్టీ బిజినెస్ లో .. బడా బాబులు
-అధికారులు చర్యలు చేపట్టాలని అక్షర మహిళా మండలి డిమాండ్

2 లో..



# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధం
- ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

2 లో..



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు.

# మోడి పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – కేంద్రంలోని బిజేపి పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం జరుగుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపులో భాగంగా కార్మిక, కర్షక, ఉద్యోగ, మహిళా, మోటార్ ట్రాన్స్పోర్టు, ఆటో, క్యాబ్, భారీ వాహనాలు, పలు వర్గాలు సమ్మెల్లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గురువారం చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ ప్రధాన రోడ్లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతు కార్మికుల రక్తతర్పణంతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రప్రభత్వం నాలుగు లేబర్ కోడ్లుగా రూపొందించి కార్మికుల పట్ల వివక్ష చూపుతూ వారి పొట్టను కొడుతుందన్నారు. ఈ సమ్మెలో భాగంగా ఎన్నడూ లేని విధంగా సింగరేణి రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, వారితో పాటుగా ఆశాలు, అంగన్ వాడీలు, పంచాయితీ కార్మికులు, ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాడరని, ఇది కేంద్ర ప్రభుత్వ వైఖరికి దేశం తెలుపుతున్న నిరసనన్నారు. దేవుడు మోడికి మాత్రమే దేవుడు కాదని, శ్రీరాముడు ప్రజలందరికీ దేవుడని, ఇదే విషయాన్ని పదేపదే బూచిగా చూపించడం హాస్యాస్పదం అన్నారు. అన్ని రంగాల్లో పనిచేసే వారికి కనీస వేతనాలు పెంచాలని, సింగరేణిలో బొగ్గుబావుల వేలంతో పాటు పలు సంస్థల ప్రైవేటీ కరణను నిలిపేయాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాలను రద్దు చేసి అందరికీ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, విత్తన, విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. అడ్డదారిలో తెచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని, ఈ సార్వత్రిక సమ్మెతో బిజేపి ప్రభుత్వ తప్పుడు విధానాలపై ప్రజలు, కార్మికులు, కర్షకులకు పూర్తి అవగాహన వచ్చిందని చెప్పారు. ప్రజా, కార్మిక, కర్షక విధానాలు అవలంభించే పాలకులు ఎక్కువ కాలం నిలువలేరని, ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, సహాయ కార్యదర్శులు గెడార్డు నగేష్, వాసిరెడ్డి మురళీ, గ్రామ పంచాయితీ వర్కర్స్ జిల్లా సహాయ కార్యదర్శి అమర్, అంగన్ వాడీవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి, విద్యానగర్ సర్పంచ్ శాంతిప్రియతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్‌ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎన్నికల నియమావళి, ఓట్ల లెక్కింపు విధానం, అనుసరించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించామని వివరించారు. ప్రతి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీల్ చేసి భద్రపరిచినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని, ప్రతి టేబుల్ వద్ద పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేందుకు ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం కల్పించామని, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో చట్టవ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయుటకు సెక్షన్ 163–బి అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం ఐదుగురికిపైగా వ్యక్తులు గుమికూడరాదని, అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డిఎస్పి సతీష్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు...

కౌంటింగ్ హాల్స్ లో కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, వీరందరికి సంబంధిత పాసులు జారీ చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో కౌంటింగ్ ప్రారంభ మవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటించాలని అన్నారు. కౌంటింగ్ తర్వాత రిజెక్ట్ ఐనా బ్యాలెట్ పత్రాలతో సహా మొత్తం ఎన్నికల సామాగ్రి సీజ్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఏదులా పురం లోని 31 వార్డులు, మధిరలోని 22 వార్డులకు, సత్తుపల్లి లోని 23 వార్డులకు, వైరా, కల్లూరు లోని 20 వార్డులకు రెండు రౌండ్ లలో కౌంటింగ్ పూర్తయ్యేలా టేబుల్స్ వేసి కౌంటింగ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికల కౌంటింగ్ సంబంధించి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్స్ తరలించే ప్రక్రియ గురించి ముందుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందించి, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ విధుల అధికారులు విధుల్లో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావివ్వవద్దని, అప్రమత్తంగా ఉంటూ, తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. మునిసిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉంటూ, ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని, అధికారులు, కౌంటింగ్ సిబ్బందిని గైడ్ చేస్తూ, ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లుదా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు..

కౌంటింగ్ కేంద్రాల వద్ద నిషేధిత కర్రలు, లాఠీలు, పేలుడు పదార్థాలు, ఆయుధాలతో తిరగడాన్ని నిషేధించారు. మైకులు, మ్యూజిక్ సిస్టమ్, ప్రసంగాలు చేయడం, నిషేధిత ఫోటోలు, సింబల్స్, ప్లకార్డులు ప్రదర్శించకూడదని ఆదేశించారు. ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు, బహిరంగ సభలు, సమావేశాలు నిషేధమని, ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని పేర్కొన్నారు. రోడ్లు మరియు బహిరంగ ప్రదేశాలలో గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, డీజేలు పెట్టుకోవడం,టపాసులు కాల్చడంపై నిషేధం విధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు, మిలటరీ, ఎలక్షన్ అధికారులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. అదేవిదంగా ఓట్ల లెక్కింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

## మణుగూరులో అక్రమ ఫైనాన్స్ మాఫియా



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు ఏరియాలో అక్రమ ఫైనాన్స్ మాఫియా రోజు రోజుకు రెచ్చిపోతోందని.. బడా బాబుల ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల ఆర్థిక దాహానికి పేద ప్రజలు బలైపోతున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. స్థానికంగా ఉన్న కొంతమంది బడా బాబులు ఫైనాన్స్ బిజినెస్ ను యథేచ్ఛగా సాగిస్తున్నారని.. ఒక్క మణుగూరు పట్టణంలోనే అక్రమంగా కోటి,అరకోటి రూపాయల చిట్టీలు కూడా నడుస్తున్నాయన్నారు. అంతే కాకుండా మరి కొంతమంది నూటికి ఆరు రూపాయల నుండి పది రూపాయల వడ్డీని వసూలు చేస్తున్నారని అన్నారు. మధ్యతరగతి, సామాన్య ప్రజల ఆర్థిక అవసరాలే పెట్టుబడిగా ఫైనాన్స్ వ్యాపారస్తులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారని..గ్రామాల నుండి పట్టణాల దాకా అక్రమ ఫైనాన్స్ దందా సాగుతోందని..అంతే కాకుండా ఆంధ్రానుండి వచ్చిన కొందరు రోజుల ఫైనాన్స్,వారం ఫైనాన్స్,వంద రోజుల ఫైనాన్స్ ఇలా అనేక రకాల అక్రమ వడ్డీల మాఫియా కొనసాగిస్తున్నారని వెంటనే ఏజెన్సీలో సాగుతున్న అక్రమ ఫైనాన్స్, వడ్డీ వ్యాపారాలను నిలిపివేయాలని సరోజ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య,కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, డేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక ,లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్టమైన చర్యలు : కల్లూరు ఏసీపీ

కల్లూరు మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రశాంతంగా పారదర్శకంగా ఉండేలా గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24ఐ7 పోలీసు నిఘాతో మూడు అంచెల భద్రతా వ్యవస్థ అమలులో ఉందన్నారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, ఇంక్, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, ఇతర అనధికార వస్తువులు నిషేధించబడ్డాయని, ×ణ కార్డులు కలిగిన ఎన్నికల సిబ్బంది, ఆమోదించబడిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, కౌంటింగ్ కేంద్రాల దగ్గర సమావేశాలు, నినాదాలు, ఆటంకాలకు అనుమతించబడదని అన్నారు. ఉల్లంఘనలపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం 13, ఫిబ్రవరి 2026

# కె.వై.సి సురక్షిత బ్యాంకింగ్ వైపు మీ మొదటి అడుగు

- ఫిబ్రవరి 9నుండి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు
- కె. వై.సి. అప్ టు డేట్ గా ఉంచుకోవాలి
- జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వి. రామి రెడ్డి




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – కె.వై.సి.– మీ బ్యాంక్ ఖాతాను సురక్షితంగా ఉంచడంలో మీ మొదటి అడుగు అనే ఇతివృత్తం తో, భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఫిబ్రవరి 9 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు, అన్నపురెడ్డి పల్లి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో, గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వి. రామి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కె. వై.సి. అప్ టు డేట్ గా ఉంచుకోవాలని సూచించారు.కె. వై. సి. కి అవసరం అయిన డాక్యుమెంట్లు, బ్యాంక్ ఖాతా కు అనుసంధానం చేయడం వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు వివరించారు. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా అన్నిటిలో పేరు, చిరునామా, పుట్టిన తేదీ ఒకేలా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆధార్ కు మొబైల్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఇప్పుడు ఒక బ్యాంక్ లో కె.వై.సి అప్డేట్ చేయడం ద్వారా మిగిలిన అన్ని బ్యాంకులలో కె.వై.సి. అప్డేట్ చేసే వ్యవస్థ సి.కె.వై.సి. అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం లో 14 అంకెల సి.కె.వై.సి. నంబర్ జారీ చేస్తారు. ఈ నంబర్ మిగిలిన అన్ని బ్యాంకులలో ఉన్న మీ ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా మీ కె.వై.సి. అప్డేట్ అవుతుంది. తిరిగి అన్ని డాక్యుమెంట్లు సమర్పించే అవసరం లేకుండా, 7799022129 కి కస్టమర్ రిజిస్టర్డ్ మొబైల్ నుండి మిస్డ్ కాల్ చేయడం ద్వారా తన సి . కె.వై.సి. నంబర్ సులభంగా తెలుసుకోవచ్చు అని తెలిపారు.కె. వై. సి. పేరుతో ఫోన్ ద్వారా, ఆన్లైన్ లింకుల ద్వారా జరుగుతున్న మోసాల గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఇతరులు మీ ఖాతాని ఉపయోగించే అవకాశం ఇవ్వవద్దుఅని, వారు చేసే మోసపూరిత లావాదేవీలకు మీరే బాద్యులౌతారని తెలియచేసారు. అలా చేస్తే మీరు మనీ మ్యూల్ గా పరిగణించబడి చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. మీ బ్యాంక్ ఖాతా కు సంబంధించిన వివరాలు, ఓ.టి.పి, ఏ.టి.యం. పిన్ నంబర్, నెట్ బ్యాంకింగ్ పాస్వర్డ్ ఎవరికీ తెలియనివ్వద్దు. తెలియని లింకులు నొక్కొద్దు – మోసగాళ్ళకు చిక్కొద్దు అంటూ ప్రజలకు అవగాహన కలిగించారు. ఒక వేళ, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి ఫోన్ చేసి కంప్లైట్ చేయాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాలు అతి తక్కువ ప్రీమియం తో అందరికీ అవసరం అయిన, అందుబాటులో ఉన్న పథకాలు అంటూ వాటి వివరాలు తెలియచేశారు.గ్రామ సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ తమ గ్రామ ప్రజలు అవగాహనతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నరేష్ బాబు, కార్యదర్శి .నరేష్, సి. ఎఫ్ ఎల్. దమ్మపేట కౌన్సిలర్ ప్రమీల, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దిపల్లిలో వైద్య శిబిరం



మణుగూరు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)–వలస గిరిజన మారుమూల గ్రామమైన పెద్దిపల్లిలో మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అక్కడ నివసిస్తున్న గుత్తికోయలు వారికి వారి పిల్లలకు అవసరమయ్యే చికిత్స అందించారు.అనంతరం చికిత్స పొందిన 45 మందికి వారికి అవసరమయ్యే మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ ఎం నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ మణుగూరు సెక్రటరీ ఎం ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు



భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం ఏరియా హాస్పిటల్ ల్లో వైద్య సేవలు పొందుతున్న రోగులను గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు సందర్శించి వైద్యులు రోగులకు అందించే సేవల తీరును పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.ప్రత్యేకంగా చిన్నపిల్లల వార్డు ను సందర్శించి తల్లి, పిల్లలకు అందుతున్న వైద్యం గురించి స్వయంగా పేషెంట్ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.పేషెంట్ కుటుంబ సభ్యులు చెప్పిన విధానం పట్ల హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. అనంతరం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిడ్ డై మీల్స్ కార్యక్రమంలో పాల్గొని పేషెంట్ కుటుంబ సభ్యులకు టిఫిన్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, హాస్పిటల్ సిబ్బంది, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలి




కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– 44 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు మరణ శాసనాన్ని రాయాలని చూస్తున్న మోడీ నీ గద్దె దించే వరకు కార్మిక కర్షక ఐక్య పోరాటాలు ఆగవని మోడీ నిరంకుశ విధానాలపై కార్మికులకు ఉన్న వ్యతిరేకత దేశవ్యాప్త సమ్మెతో మరోసారి ప్రపంచానికి తెలిసిందని సిఐటియు మండల కన్వీనర్ కొమరం కాంతారావు స్పష్టం చేశారు.గురువారం దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మె కరకగూడెం మండలం లో విజయవంతమైంది. సమ్మెతో అన్ని స్కీం వర్కర్లైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన ప్రభుత్వ శానిటేషన్ గ్రామపంచాయతీ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో కార్మిక ప్రదర్శన నిర్వహించి సమ్మెను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టిన నాటినుండి ఒక్కొక్కటిగా కార్మిక హక్కులను కాలరాస్తూ చివరి అస్త్రంగా కార్మిక చట్టాలను సైతం రద్దు చేశారని అన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అమల్లోకి తీసుకురావాలని ఇప్పటికే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం తాసిల్దార్ వట్టం కాంతారావు కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి రంగం నాయకులు భవాని, స్వరూప, సుజాత, శిరీష, మంగతాయారు గ్రామపంచాయతీ రంగం కార్మికులు గుమ్మడవెల్లి కృష్ణ ధనుంజయ్ చర్ప సాంబశివరావు, రమాదేవి ,సావిత్రి , మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువును సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారి సౌరబ్ శర్మ



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వాపురం మండల పరిధిలోని తుమ్మలచెరువును గురువారం ట్రైనీ కలెక్టర్ (ఐఏఎస్) సౌరబ్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న బోటింగ్ సేవలను తనిఖీ చేశారు.అనంతరం సుప్రియ క్లస్టర్ మహిళా సంఘ సభ్యులతో సమావేశమై పర్యాటక కేంద్రం నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఎంతమంది పర్యాటకులు వస్తున్నారు ఒక్కొక్కరి నుంచి ఎంత రుసుము వసూలు చేస్తున్నారు ఆదాయం––వ్యయాలు ఎలా ఉన్నాయి,వంటి అంశాలపై విచారణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మలచెరువును మరింత అభివృద్ధి చేస్తే పర్యాటకులను ఆకర్షించే అవకాశముందని, దీని ద్వారా మహిళా సంఘాలకు మంచి ఆదాయం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మనిధర్, రెవెన్యూ సెక్రటరీ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, స్థానిక సర్పంచ్, బోటింగ్ నిర్వాహకులు పాయం శృతి, వంకాపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ భద్రత, పెన్షన్ సాధన-కోసం కార్మిక చట్టాలను కాపాడుకోవాలి -టిఎస్‌యూ టిఎఫ్




భద్రాచలం ఆర్సి సూర్య( మేజర్ న్యూస్ )– దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం నాయకత్వం సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గం తమ ఉద్యోగ భద్రతను నిలబెట్టుకోవడానికి, పాత పెన్షన్ విధానా న్ని సాధించడానికి, ఉద్యోగులకు రావలసిన వివిధ రకాల బెనిఫిట్స్ సాధించుకోవడం, మంచి పి ఆర్ సి ని పొందడం కోసం కార్మిక చట్టాలను రక్షించుకోవాల్సిన అవసరం ఉన్నదని, కార్మిక చట్టాలు లేకపోతే ఉద్యోగులకు కనీస నిరసన హక్కు కూడా లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘం గా టిఎస్ యుటిఎఫ్ నేడు కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జరుగుతున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలియజేశారు. అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం అమలుచేసి కేజీబీవీ ఉ యు ఆర్ ఎస్ మరియు రెసిడెన్షియల్, మోడల్ స్కూల్స్ లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, గెస్ట్ టీచర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల మూసివేత విధానాన్ని ఆపాలని, నూతన విద్యా విధానం 20– 20 ని రద్దు చేయాలని , సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల కోశాధికారి ఎస్ ఆశాలత ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ కే . సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రగిరిలో కార్మిక సమ్మె సక్సెస్

**-మోడీ సర్కార్ దిగి వచ్చేంతవరకు ఐక్య పోరాటాలను కొనసాగిస్తాం.....**
**-సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్..**
**-లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలి......**
**-సిఐటియు సీనియర్ నాయకులు ఎం. బి నర్సారెడ్డి..**
**-కార్మికుల పోరాటానికి ప్రభుత్వాలు దిగిరాక తప్పదు......**
**-ఏఐటీయూసీ నాయకులు శివాజీ.**
**-కార్మికుల సార్వత్రిక సమ్మెకు టీఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు......**
**-టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్.**
**-కార్మిక సమ్మెతో స్తంభించిపోయిన భద్రాద్రి...**







భద్రాచలం సూర్య ఆర్ సి (మెజర్ న్యూస్):– 44 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు మరణ శాసనాన్ని రాయాలని చూస్తున్న మోడీ నీ గద్దె దించే వరకు కార్మిక కర్షక ఐక్య పోరాటాలు ఆగవని మోడీ నిరంకుశ విధానాలపై కార్మికులకు ఉన్న వ్యతిరేకత దేశవ్యాప్త సమ్మెతో మరోసారి ప్రపంచానికి తెలిసిందని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ స్పష్టం చేశారు. దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మె భద్రాచలం పట్టణంలో విజయవంతమైంది సమ్మెతో అన్ని కార్మిక వాడలతోపాటు కార్మిక అడ్డాలు నిర్మానుషంగా మారాయి భవన నిర్మాణ కార్మికులతో పాటు స్కీం వర్కర్లైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన ప్రభుత్వ శానిటేషన్ గ్రామపంచాయతీ కార్మికుల తో పాటు జిసిసి హమాలి బజారు హమాలి ఇతర ముఠా సంఘాలు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనటమే కాకుండా పెద్ద సంఖ్యలో భద్రాచలం పట్టణ పురవీధులలో కార్మిక ప్రదర్శన నిర్వహించి సమ్మెను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలగాని రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఏజే రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టిన నాటినుండి ఒక్కొక్కటిగా కార్మిక హక్కులను కాలరాస్తూ చివరి అస్త్రంగా కార్మిక చట్టాలను సైతం రద్దు చేశారని అన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అమల్లోకి తీసుకురావాలని ఇప్పటికే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేస్తూ 12 గంటల పని విధానాన్ని తీసుకురావటమే కాకుండా కార్మికులను విభజించి పాలించే విధంగా యూనియన్లు పెట్టే అవకాశాన్ని కూడా లేకుండా మోదీ సర్కార్ నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతివేసిన కార్మిక చట్టాలను పునర్దించాలని ఏజే రమేష్ డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ దిగివచ్చేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలను కొనసాగిస్తామని ఈ సమ్మెతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరవకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

**–ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలి......!**

**–సిఐటియు సీనియర్ నాయకులు ఎం బి నర్సారెడ్డి...**

2004లో యూపీఏ వన్ ప్రభుత్వంలో వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వేరేమియం చేస్తూ వి జి రామ్ జి బిల్లుని తీసుకువచ్చి ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిస్తున్నారని సిఐటియు నాయకులు ఎం బి నర్సారెడ్డి అన్నారు. విత్తన చట్ట సవరణ బిల్లుతో పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా విదేశీ విత్తనాలను బలవంతంగా మన రైతులకు అంతకంటే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు చిన్న రైతులు పట్టణాలలో సంఘటిత అసంఘటిత కార్మికులు ఏకకాలంలో రోడ్డున పడేస్తే మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సార్వత్రిక సమ్మెతో ప్రభుత్వ దిగిరాకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉదృతం చేయాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు.

**–కార్మికుల పోరాటాలకు ప్రభుత్వం దిగిరాక తప్పదు**

కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు మనుగడ సాధించిన చరిత్ర లేదని కార్మికుల పోరాటాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని ఏఐటియుసి భద్రాచలం పట్టణ కార్యదర్శి మా రెడ్డి శివాజీ అన్నారు. జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన ఫిబ్రవరిలో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఒక తాటిపైకి వచ్చి సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నాయని అన్నారు. కార్మికులకు మరణ శాషానాలుగా నిలుస్తున్న కోడ్లను రద్దు చేసేంతవరకు ఏఐటీయూసీ పోరాటాలలో భాగస్వామి అవుతుందని శివాజీ స్పష్టం చేశారు.

**–కార్మికుల సార్వత్రిక సమ్మెకు టీఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతి**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసించే విద్యార్థులు దిగువ మధ్య తరగతికి చెందిన కుటుంబాల నుండే వస్తుంటారని దిగువ మద్దతు తరగతి కుటుంబాలంటేనే కార్మిక కుటుంబాలని అటువంటి కార్మిక కుటుంబాలను రోడ్డు మీద పడేసే మోడీ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ తెలిపారు. కార్మికులు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి మాట్లాడారు. నూతన కార్మిక కోళ్ళతో కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతుంటాయని ఆ ప్రభావం ప్రభుత్వ విద్యపై కూడా పరోక్షంగా పడే ప్రమాదం ఉందని విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు వారి హక్కు సాధన కోసం చేసే పోరాటాలకు ఐక్య ఉపాధ్యాయ సంఘాలు ఎప్పుడు అండగా నిలుస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎర్రం శెట్టి వెంకట్ రామారావు నకిరేకంటి నాగరాజు ఎస్ అజయ్ కుమార్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు మునిగల శివ ప్రశాంత్ మాట్లాడగా భవన నిర్మాణ కార్మికులు గుమ్మడి నాగరాజు కార్పెంటర్స్ యూనియన్ నాయకులు అనుకోసం మధుసూదనాచారి అప్పారి రాము ఎల్ఐసి ఏఓఐ నాయకులు అరవింద్ జోగారావు మధ్యాహ్న భోజన కార్మికులు పిలక శివకుమారి ఐకెపి వివో ఏ అధ్యక్ష కార్యదర్శులు చంద్ర లీల వెంకటలక్ష్మి అంగనవాడి అధ్యక్ష కార్యదర్శులు లలిత ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ కార్మికులు గీత మమత తో పాటు జిసిసి చెన్నుపాటి గ్రామపంచాయతీ బజారుహమాలి రంగాల కార్మికులు తమ సంఘాల బ్యానర్లతో కార్మిక ప్రదర్శనలో పాల్గొన్నారు.

## జీ.వో.ఆర్.టి.నెం. 70ను వెంటనే ఉపసహరించుకోవాలి

-భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తెల్లం కి మెమోరండం అందజేత..

- భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్...



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )–షెడ్యూల్డ్ ఏరియా ప్రజల న్యాయ హక్కులను హరిస్తున్న జి.ఓ. ఆర్.టి. నెం.70 ను వెంటనే ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఫిబ్రవరి నెల 6 –2026న తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఈ జి.ఓ. ద్వారా సివిల్ న్యాయ పరిపాలనను తిరిగి ఆర్డీవోలు / సబ్ కలెక్టర్లకు అప్పగించడం ప్రజల న్యాయ హక్కులపై ప్రభావశీ చూపుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మొబైల్ కోర్టులు ప్రజల న్యాయ భరోసా!**

1990లో ఏర్పాటు చేసిన మొబైల్ కోర్టులు దూర, గిరిజన ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేందుకు స్థాపించబడ్డాయని,పేదలు, ఆదివాసీలు, అంతర్గత ప్రాంత ప్రజలు కోర్టు వద్దకు రావడం కష్టమైన సమయంలో ఈ కోర్టులు వారికి న్యాయం అందించాయి. ఇప్పుడు ఆ వ్యవస్థను బలహీనపరచడం అంటే షెడ్యూల్డ్ ఏరియా ప్రజలను న్యాయం నుండి దూరం చేయడమే అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం తీవ్రంగా విమర్శించారు..

**చట్టపరమైన ఆధారం లేని నిర్ణయం!**

గత హైకోర్టు తీర్పుల్లో మొబైల్ కోర్టులు పరిమిత కాలానికి మాత్రమే ఏర్పాటు కాలేదని స్పష్టంగా పేర్కొనబడింది. అయినప్పటికీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తుతు శీ దని ఆయన తెలిపారు.. ఈ నేపథ్యంలో

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ను కలిసి, ఏజెన్సీ ప్రజల న్యాయ సంబంధమైన హక్కులను గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేయాలని, ఎమ్మెల్యే తెల్లం కు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు ఎంవి ప్రసాద్, కొడాలి శ్రీనివాసన్, కే శ్రీమన్నారాయణ, ఎం గణపతి రావు, రావి రామ్మోహన్, పేరాల నాగరాజు, పి. సీనియర్ అడ్వకేట్ పామరాజు తిరుమలరావు, పడిసిరి శ్రీనివాస్, చీమల నరసింహారావు, తాతా లలిత, అరుణ శ్రీ, రమా, పి భాస్కరరావు, బండి రాంప్రసాద్, తరుణి, రేఖ, అనిల్, కొరస కృష్ణార్జునరావు,, ఎం సంధ్యారాణి, సల్మా, గాయత్రి,, బి.రామకృష్ణ, కారం రమేష్, ఆశ్రిత తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో రైతులు నూతన ఒరవడి నేర్చుకోవాలి

**– నిరంతర ఆదాయం వచ్చే పంటలపై మొగ్గు చూపాలి**
**– బయోచార్ బొగ్గు తయారీ విధానాన్ని రైతులకు వివరించిన కలెక్టర్**

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– వ్యవసాయంలో రైతులు నూతన ఒరవడి నేర్చుకొంటూ, నిరంతర ఆదాయం వచ్చే పంటలపై మొగ్గు చూపాలని, బయోచార్ బొగ్గు తయారీ విధానాన్ని రైతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామపంచాయతీ లో గురువారం బయోచార్ (పత్తి కట్టెనుండి బొగ్గు తయారీ) తయారీ విధానం, పంట పొలాలకు బయోచార్ ఉపయోగశీ గురించి బేతంపూడి, తొమ్మిదవ మైలు తండా గ్రామాల రైతులకు, ఏర్పాటు



చేసిన అవగాహన కార్యక్రమానికి హాజరై రైతులకు అవగాహన కల్పించారు. రైతు భద్రం పొలంలో బయోచార్ బొగ్గు తయారీ విధానాన్ని రైతులకు వివరించారు.రైతు పొలంలో ఏర్పాటుచేసిన అజోళ్ళ పెంపకాన్ని పరిశీలించి దాని ఉపయోగాలు రైతులకు వివరించారు. రైతులు తెలివిగా వ్యవసాయం పద్ధతులు నేర్చు కోవాలని ప్రతి రైతు



కుటుంబానికి 3 నుండి 4 పద్ధతుల ద్వారా నిరంతరం ఆదాయం వచ్చే మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా కౌజు పిట్టల పెంపకం, మునగ తోట పెంపకం, చేప పిల్లల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, తేనెటీగల పెంపకం, కూరగాయల పెంపకం, మేకల పెంపకం లాంటి వనరుల ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అడిషనల్ కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన, ఎంపీడీవో బైరు మల్లేశ్వరి, తాహసిల్దార్ లంకా వీరభద్రం,బేతంపూడి, తొమ్మిదో మైలు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు ఊకే సునీత, బానోతు పూర్ణ, ఎంపీఓ గణేష్ గాంధీ, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, డి ఆర్ డి ఏ కన్సల్టెంట్ రాజు, అదనపు కార్యక్రమ అధికారి కాళంగి శ్రీనివాస్, ఇంజనీర్ లు తిరుపతయ్య, గణేష్, ఉపాధి హామీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, కార్యదర్శులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.



# తీవ్ర మైన అయోర్టిక్ స్టెనోసిస్తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్‌కు అత్యాధునిక టెక్నాలజీతో చికిత్స



### -అడ్వా న్స్ డ్ టి. ఏ.వి. ఐ పక్రిృయిను
### -విజయవంతంగా నిర్వహించి ప్రాణాలు నిలబెట్టిన యశోద హాస్పిటల్స్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లాకు చెందిన వాసుదేవమూర్తి(78) అనే పేషెంట్ కు సోమాజిగూడయశోద హాస్పిటల్స్ వైద్యు లు అత్యంత క్లిష్టమైన ట్రాన్స్ కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ పక్రిృయి నువిజయవంతంగా నిర్వహించి ప్రాణాపాయం నుండి రక్షించారు. ఆయన తీవ్రమైన అయోర్టిక్ స్టెనోసిస్ (గుండెవాల్వ్‌కుంచించుకుపోవడం) సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు.వాసుదేవమూర్తి అకస్మా త్తుగా శ్వా స తీసుకోవడంలో తీవ్ర మైన ఇబ్బందిపడుతూ, అత్యవసర స్థితిలో ఆసుపత్రికివచ్చారు.పరిస్థితి వేగంగా విషమిస్తుండడంతో ఆయనకు వెంటనేవెంటిలేటర్ సపోర్ట్ అందించాల్సి వచ్చింది.ఎకోకార్డియోగ్రఫీ సిటీ అయోర్టోగ్రఫీ పరీక్షలు నిర్వహించగా, గుండెలోని అయోర్టిక్ వాల్వ్ తీవ్రంగా ఇరుకైనట్లునిర్ధారణ అయ్యింది.సకాలంలో చికిత్స అందకపోతేఇదిప్రాణాంతకంగా మారేఅవకాశం ఉన్న అత్యంత క్లిష్టమైన పరిస్థితి.పేషెంట్ వయస్సు , అప్పటికేఉన్న తీవ్ర మైన అనారోగ్య పరిస్థితులు ఓపెన్-హార్ట్ సర్జరీవల్లకలిగేఅధికప్రమాదాన్ని పరిగణనలోకి తీసుకున్న కార్డియాలజీ బృందం, కోత లేకుండా అత్యా ధునిక టి. ఏ .వి. ఐ పక్రిృయి ను తక్షణమేనిర్వహించాలని నిర్ణయించింది .జనవరి2026లో, కుడిఫెమోరల్ ఆర్టరీద్వా రా 26 ఎం.ఎం.మెడ్ట్రానిక్ ఎవోలట్ పి.ఆర్.ఓం వాల్వ్ ను ఉపయోగించి ఈపక్రిృయి ను విజయవంతంగా పూర్తిచేశారు. సర్జరీతర్వా త పేషెంట్ ఆరోగ్యం వేగంగా మెరుగుపడింది. ఆయననువెంటిలేటర్ సపోర్ట్ నుండితొల గించగా, శ్వా స తీసుకోవడంలో ఎటువంటిఇబ్బందిలేకుండా స్థిరమైన ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యా రు.ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ డాక్టర్. జగదీష్ మాదిరెడ్డి(కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్) మాట్లాడుతూ"తీవ్ర మైన అయోర్టిక్ స్టెనోసిస్ ఉన్న వృద్ధులకు మరియు ఓపెన్-హార్ట్ సర్జరీచేయలేని హై-రిస్క్ రోగులకు టి. ఏ.వి. ఐ ఒక వరంలాంటిది అని అన్నారు .ఈ పేషెంట్ ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికివచ్చారని సకాలంలో స్పందించడం వల్లఆయన ప్రాణాలుకాపాడగలిగామున్నారు.టి. ఏ.వి.ఐ అనేది అత్యంత సంక్లిష్టమైన పక్రిృయి అని ,దీనికి ఖచ్చితమైన పణ్రాళిక నైపుణ్యం అవసరమని అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో స్వతంత్‌రంగా టి.ఏ.వి. ఐ నిర్వహించడాని కిసర్టిఫికేషన్ పొందిన అతికొద్దిమందికార్డియాలజిస్టులలో ఒకరిగా, చికిత్సకు చాలా తక్కు వ అవకాశాలు ఉన్న పేషెంట్లకు ఇటువంటిఅత్యా ధునిక చికిత్సను అందించడం నాకు ఎంతోసంతృప్తిని ఇస్తుందన్నారు. ఖమ్మం వంటిజిల్లాల్లోని రోగులకు కూడా అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందుబాటులోకితీసుకురావడానికిమేము కట్టుబడ ి ఉన్నామని." అన్నా రు.యశోద హాస్పిటల్స్ అధునాతన స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్స్ లో అగ్రగామిగా ఉంటూ, నిపుణులైన వైద్యులుఅత్యా ధునిక సాంకేతికతతో పప్రంచ స్థాయి గుండె సంరక్షణను అందిస్తోంది.యశోద గ్రూప్ గురించియశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన పజ్రలకు నాణ్యమైనఆరోగ్య సేవలను అందిస్తోందన్నారు.సమర్థవంతమైన నాయకత్వం బలమైన యాజమాన్యం కింద, యశోద గ్రూప్అత్యు న్నత పమ్రాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ 'గా ఎదిగిందన్నారు.పేషెంట్ల అవసరాలకుఅనుగుణంగా, అరుదైన క్లిష్టమైన పక్రిృయి ల కోసం సైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ , యశోద గ్రూప్ పతి?ర వైద్య విభాగంలోనూ అత్యా ధునిక రోగనిర్ధారణ చికిత్సా సేవలను అందిస్తోందన్నారు.

# భవిష్యత్ సాంకేతికతలపై ఏఐ శిక్షణ శిబిరం

### -ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

హ్యూమానిటీస్ ‌ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ , మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహకారంతో, ఐబీఎం స్కిల్ బిల్డ్ స్పాన్సర్ గా సోమవారం నాడు బీటెక్ మొదటి సంవత్సర విద్యారినులకు ఏఐ ఫండమెంటల్స్‌పై ఒకరోజు వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్న అత్యంత ముఖ్యమైన రంగమని, విద్యార్థులు ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై మౌలిక అవగాహన పొందడం ద్వారా భవిష్యత్‌లో ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే స్థితికి చేరుకుంటారని , ఐబీఎం స్కిల్ బిల్డ్ వంటి అంతర్జాతీయ సంస్థల సహకారంతో నిర్వహించబడుతున్న ఈ ఏఐ ఫండమెంటల్స్ వర్క్‌షాప్ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదపడు తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ శక్తిని పెంపొందించి, పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా తీర్చిది ద్దుతాయని,ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హ్యూమాని టీస్ ‌ సైన్సెస్ విభాగం, ఐఐసీ సమన్వయకర్తలు, అధ్యాపకులు మరియు సహకారం అందించిన మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగంలో కృత్రిమ మేధస్సు ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తోందని, విద్యార్థులు ఏఐ ఫండమెంటల్స్‌పై మౌలిక అవగాహనతో పాటు ఆవిష్కరణ దృక్పథాన్ని అలవర్చుకోవడం అత్యంత అవసరమని, విద్యార్థులు పాఠ్యప్రణాళికలో నేర్చుకునే సిద్ధాంత జ్ఞానాన్ని పరిశ్రమ అవసరాలకు అనుసంధానించగలిగినప్పుడే వారు పోటీ ప్రపంచంలో ముందంజలో నిలుస్తారని, ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు ఏఐ యొక్క మౌలిక సిద్ధాంతాలు, డేటా ఆధారిత ఆలోచన విధానం, సమస్య పరిష్కార దృక్పథం మరియు నైతిక విలువలపై స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతుందని, ఐఐసీ మార్గదర్శకత్వంలో విద్యార్థుల్లో పరిశోధనాత్మక




దృక్పథం, ఆవిష్కరణ ఆలోచనలు, స్టార్టప్ దృక్పథాన్ని పెంపొందించే ప్రయత్నం జరుగుతోందని, ఇది వారి అకాడమిక్ ప్రాజెక్టులు, మినీ ప్రాజెక్టులు మరియు భవిష్యత్ పరిశోధనలకు బలమైన పునాది వేస్తుందని, ఐబీఎం స్కిల్ బిల్డ్ వంటి పరిశ్రమ ఆధారిత శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల పాఠ్యాంశాలకు అదనపు విలువను చేకూర్చి, ఉద్యోగోపాధి సామర్థ్యాన్ని పెంచుతాయని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల అకాడమిక్ ప్రగతితో పాటు వృత్తి నైపుణ్యాలను సమతుల్యంగా అభివృద్ధి చేస్తాయని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తరగతి బోధనతో పాటు వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు అత్యంత అవసరమని, ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో సాంకేతిక అవగాహనను పెంపొందించి, పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానం, సమస్య పరిష్కార దృక్పథం మరియు ఆత్మవిశ్వాసాన్ని పొందుతారని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇటువంటి విలువైన శిక్షణలు వారికి బలమైన పునాదిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, మరియు మొదటి సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.






# మహా శివరాత్రి జాతరకు ప్రత్యేక బస్సులు:-డిఎం మధిర

**వైరారూరల్(సూర్య న్యూస్):-**



మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 15 తెల్లవారుజామునుండి (ఉదయం 3 గంటల నుండి) వైరా బస్టాండ్ నుండి స్నానాల లక్ష్మీపురం కు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు మధిర డిపో మేనేజర్ ఆర్ రామయ్య గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. వైరా బస్టాండ్ నుండి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్ అందుబాటులో ఉంటుందని మేనేజర్ తెలిపారు. అదేవిధంగా ఆ రోజు రాత్రి స్వామి కల్యాణం పూర్తయ్యే వరకు లక్ష్మీ పురం నుండి వైరా కు బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని జాతరకు తరలివచ్చే భక్తులందరూ వినియోగిం చుకోవాలని తెలిపారు. భక్తుల రద్దీకనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు మేనేజర్ రామయ్య తెలిపారు.

# ఈనెల13న యధావిధిగా రవాణా శాఖ సేవలు ..

### -వాహనదారులు గమనించాలని విజ్ఞప్తి..
### -జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అన్ని సేవలు అందు బాటులో ఉంటాయని జిల్లా రవాణాశాఖ అధికారి ధర్మపురి జగదీష్ గురువారం స్పష్టం చేశారు. ఈ నెల13 తారీకు నుండి యధావిధిగా... ఖమ్మం, సత్తుపల్లి, వైరా ఆర్టిఏ కార్యాలయంలో సేవలు అందు బాటులో ఉంటాయి, ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, దరఖాస్తుదారులు కార్యాలయంలో స్లాట్ బుక్‌బుక్ చేసుకోవచ్చని, వినియోగదారులు, ఈ విషయాలను గమనించి సహకరించవలసిందిగా , ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ కోరారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే మూసివేత ఖాయం!

-అనుమతులు లేకుండా ఆస్పత్రులు నడిపితే చర్యలు తప్పవు

-ప్రైవేట్ హాస్పిటల్స్‌కు డీఎంహెచ్ఓ కఠిన హెచ్చరిక

-నిబంధనలు పాటించని ఆస్పత్రులపై గట్టి దాడి

-అక్రమాలకు అడ్డుకట్ట... తనిఖీలతో అధికారుల హెచ్చరిక

-క్వాలిఫైడ్ డాక్టర్లు లేనిపక్షంలో లైసెన్స్ రద్దు!

-అనుమతులు లేకపోతే తాళాలు వేస్తాం!

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:-**

ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ప్రైవేట్ ఆస్పత్రులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ రామారావు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని




పలు ప్రైవేట్ ఆస్పత్రులపై ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆస్పత్రు ల రికార్డులు, ల్యాబ్ అనుమ తులు, పరిశుభ్రత, సిబ్బంది అర్హతలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రభుత్వ అను మతులు లేకుండా ఆస్పత్రులు నడపరాదని స్పష్టం చేశారు. ప్రతి ల్యాబ్ చట్టబద్ధ అనుమతులతో పనిచేయాలన్నారు. అర్హత కలిగిన వైద్యులే ప్రజలకు వైద్యం అందించాలన్నారు. నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మండల వైద్యాధికారి డాక్టర్ ఈ. సాయికుమార్, డాక్టర్ లక్ష్మీ లోహిత తదితరులు పాల్గొన్నారు.






# మహాశివరాత్రి సందర్భంగా నీలాద్రికి 25 ప్రత్యేక బస్సులు

## – ఆర్టీసీ డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్;**



మహాశివరాత్రి సందర్భంగా నీలాద్రిశ్వరుని ఆలయానికి సత్తుపల్లి నుండి ఆదివారం నాడు 25 ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. మహాశివ రాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సత్తుపల్లి డిపో నుండి నీలాద్రికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి నుండి పెద్దలకు 50 రూపాయలు పిల్లలకు 30 రూపాయలు చార్జీగా నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వి ఎం బంజర నుండి కూడా నీలాద్రికి ప్రత్యేక బస్సులు నడిపే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వీటితోపాటు సత్తుపల్లి నుండి అన్నపురెడ్డిపల్లి శివాలయానికి కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 15 ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన వివరించారు. భక్తుల రద్దీను బట్టి మరికొన్ని అదనపు సర్వీసులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన భక్తులను కోరారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆర్.టి.సి సంస్థ ఖమ్మం రీజియన్ అభివృద్ధిపై మేధో మథన కార్యక్రమం

## – ఆర్.టి.సి.రీజనల్ మేనేజర్ సరిరామ్ నాయక్

**ఖమ్మం ఖమ్మం (సూర్య బ్యూరో):**



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ,ఖమ్మం రీజియన్ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు, ఆదాయ వృద్ధి వ్యయ నియంత్రణ మార్గాలపై సమగ్రంగా చర్చించేందుకు మేధో మథన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ టీజీఎస్ ఆర్టీసీ -- సరి రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం నూతన బస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో నేడు ఉదయం 11.00 గంటలకు సమావేశం నిర్వహించనున్నారు. రీజియన్‌లో గల అధికారులతో కలిసి సంస్థ అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించనున్నారు. ఈ మేధో మథన కార్యక్రమంలో ముఖ్యంగా ఆదాయ వనరుల పెంపు,సామగ్రి, సిబ్బంది మరియు నిర్వహణకు సంబంధించిన ఖర్చుల తగ్గింపు, ఆపరేషన్లలో లోపాలను తగ్గించి సమర్థత పెంపు, నిరర్థక వ్యయం నియంత్రణ, ఆదాయ లీకేజీల నివారణ , ఆటోమేషన్, ఆవిష్కరణలు మరియు యాంత్రీకరణ అవకాశాల అన్వేషణ వంటి అంశాలపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్లు, ట్రాఫిక్ మెయింటెనెన్స్ సూపర్వైజర్లు, ఏడీసీ లు , ఇతర విభాగాధిపతులు సంబంధిత సిబ్బంది హాజరుకానున్నారు. ఖమ్మం రీజియన్‌లో గల అన్ని విభాగాలు ఈ మేధో మథన కార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని, సంస్థ ఆర్థిక స్థితి మెరుగుదలకు సహకరించాలని రీజినల్ మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

# పవిత్ర రంజాన్ పండుగ జి.ఓ.10 కి మద్దతు

## – సమగ్ర అమలుకు ఆర్‌పీవీ విజ్ఞప్తి

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**



మైనారిటీల సంక్షేమ శాఖ జారీ చేసిన జి.ఓ. నెం.10 ప్రకారం పవిత్ర రంజాన్--2026 సందర్భంగా ఇఫ్తార్/డిన్నర్ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పీవీ) ఫౌండర్ & జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ స్వాగతించారు. ఈ నిర్ణయం మైనారిటీల పట్ల ప్రభుత్వా నికి ఉన్న ప్రేమ ప్రతిబింబిస్తోందని ఆయన పేర్కొన్నారు. అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో జిల్లా హెడ్‌క్వార్టర్ల తో సమానంగా ఇఫ్తార్ విందులు నిర్వహించేందుకు నిధులు ఇచ్చేలా మరింత స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని నియోజకవర్గాల్లో మండలాల సంఖ్యకు తగ్గట్టు కేటాయింపులు జరగకపోవడం వల్ల అసమానత భావన కలగవచ్చని, రాస్త్రాములోని 33 జిల్లాలు, 612 మండలాల్లో ఎక్కడా వ్యత్యాసం లేకుండా సమగ్ర అమలు జరగాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మసీదుకు కనీసం రూ.50 వేల ఇఫ్తార్ నిర్వహణ నిధులు, అలాగే రూ.1 లక్ష రూపాయలు మస్జీద్ మరమ్మతుల కొరకు నిధులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి మస్జీద్ కు నిధులు అందించి సమ దృష్టి తో చూడాలని ఆయన డిమాండ్ చేశారు. మసీదులు, ఈద్గా స్థలాల వద్ద పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. అదనంగా, మౌజన్లు మరియు ఇమామ్‌ల గౌరవ వేతనాలు తక్షణమే విడుదల చేసి, పవిత్ర రంజాన్ పర్వదినాలు శాంతి, సౌహార్ద వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సయ్యద్ సాదిక్ అలీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సూచనలను సానుకూలంగా పరిగణించి తగు నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యుత్ సంస్థ ప్రైవేటికరణ బిల్లును వ్యతిరేకిస్తూ ధర్నా

## – జేఏసీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా స్ఈ ఆఫీస్ వద్ద ధర్నా







**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**




కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో విద్యుత్ సంస్థల ప్రైవేటికరణ బిల్లు కు వ్యతిరేకం గా గురు వారం రోజు దేశవ్యప్త సమ్మె లో భాగంగా తెలంగాణా స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా స్ఈ ఆఫీస్ వద్ద జరిగిన భోజన విరామ సమయంలో నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పవర్ జేఏసీ నాయకులు పాల్గొని విద్యుత్ సంస్థల ప్రైవేటి కరణకు వ్యతిరేకంగా ప్రసంగించి కార్మికులకు, సామాన్య ప్రజలకు, రైతులకు,జరిగే నష్టాలను కార్మికులకు వివరిం చారు, ఈ నిరసన కార్యక్రమం లో పవర్ జేఏసీ నాయకులు టీ. శేషగిరి రావు, ఎం. సత్యనారాయణ రెడ్డి, వై. వి. ఆనంద్ కుమార్, నాగమల్లేశ్వరావు, ఎం. ప్రసాద్, ముడిక. శ్రీనివాస్, ఖాదర్ బాబు, నాగేశ్వరావు ఏఈ, రామకృష్ణ, నరేష్, కృపాకర్, మురళి, తదితరులు, మరియు కార్మికులు,అధికారులు,మహిళా కార్మికులు, ఆర్టిజన్స్, అన్ మ్యాన్డ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా శివరాత్రి సందర్భంగా కూడలి జాతరకు ప్రత్యేక బస్సులు

## – టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**



మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని జరిగే కూడలి జాతరకు భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. ఆదివారం (15-02-2026) మహాశివ రాత్రి సందర్భంగా, శని వారం సాయంత్రం (14-02-2026) నుంచే ఖమ్మం పాత బస్టాండ్ మరియు కాల్వోడ్డు నయాబజార్ స్కూల్ వద్ద నుండి దాదాపు 25 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సులు మొత్తం 200 ట్రిప్పులు నిర్వహించనున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక బస్సులన్నీ కామాంచికల్ మీదుగా తీర్థాల శివాలయం వరకు భక్తులను చేర్చనున్నట్లు వెల్లడించారు. శివరాత్రి జాతరకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**చార్జీ వివరాలు:**

పెద్దలు:- 30 రూపాయలు పిల్లలకు:- 20 రూపాయలు మాత్రమే. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ శివప్రసాద్ కోరారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం సురక్షితమని, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించడం ప్రమాదకరమని సూచించారు. భక్తులందరూ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఉపయోగించి సురక్షితంగా జాతరకు వెళ్లి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఏదులాపురం మున్సిపల్ వార్డుల ఓట్ల లెక్కింపు

**-రెండు రౌండ్లు, 16 టేబుళ్లు**
**-మున్సిపల్ ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం**
**- ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఈ నెల 11న జరిగిన ఏదులాపురం మున్సిపల్ వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు రెండు రౌండ్లలో 16 టేబుళ్ల యందు ప్రక్రియ పూర్తి కానుంది. ఇప్పటికే ఓట్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ కు చేరుకోవడం జరిగింది.మొత్తం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 32 వార్డులు ఉండగా ఒక వార్డు ఏకగ్రీవం కావడంతో 31 వార్డులకు ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే పోలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరగనుంది. ఓట్ల లెక్కింపునకు సంబంధించిన ప్రక్రియ ఏర్పాట్లను సంబంధిత మున్సిపల్ ఎన్నికల అధికారులు పూర్తి చేశారు. ఒక్క రౌండ్‌లో 16 టేబుళ్ల ద్వారా 16 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జరగనుంది. రెండవ రౌండ్‌లో 15 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు చేపట్టే విధంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.ఉదయం 7 గంటల లోపు ఆయా వార్డులలో పోటీలో ఉన్న అభ్యర్థులు వారికి సంబంధించిన ఏజెంట్లు కౌంటింగ్ హాలుకు చేరుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అనంతరం 8 గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది.
పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే 16 టేబుళ్ల ద్వారా 16 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. రెండు రౌండ్లు ఓట్ల లెక్కింపు ఇంచు మించు మధ్యాహ్నం లోపు పూర్తి అయ్యే అవకాశం ఉంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటు వంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇటు ఎన్నికల అధికారులు అటు పోలీస్ అధికారులు పూర్తి బందోబస్తు నిర్వహించనున్నారు. సాయంత్రం లోగా ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు అధికారికంగా వెల్లడి కానుంది.

# విజయం ఎవరికి వరిస్తుంది

**- నేడు సత్తుపల్లి మున్సిపల్ వార్డుల ఓట్ల లెక్కింపు .**
**- రెండు రౌండ్లు, 23 టేబుళ్లు,**
**మున్సిపల్ ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం**
**- ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం.**




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**
ఈ నెల 11న జరిగిన సత్తుపల్లి మున్సిపల్ వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు రెండు రౌండ్లలో 23 టేబుళ్ల యందు ప్రక్రియ పూర్తి కానుంది. ఇప్పటికే ఓట్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ కు చేరుకోవడం జరిగింది.మొత్తం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 23 వార్డుల లెక్కింపు జరగనుంది . అయితే పోలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ స్థానిక జ్యోతి నిలియం కళాశాలలో జరగనుంది. ఓట్ల లెక్కింపునకు సంబంధించిన ప్రక్రియ ఏర్పాట్లను సంబంధిత మున్సిపల్ ఎన్నికల అధికారులు పూర్తి చేశారు. ఒక్క రౌండ్‌లో 23 టేబుళ్ల ద్వారా 23 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జరగనుంది. ఉదయం 7 గంటల లోపు ఆయా వార్డులలో పోటీలో ఉన్న అభ్యర్థులు వారికి సంబంధించిన ఏజెంట్లు కౌంటింగ్ హాలుకు చేరుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అనంతరం 8 గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే 23 టేబుళ్ల ద్వారా 23 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. రెండు రౌండ్లు ఓట్ల లెక్కింపు ఇంచుమించు మధ్యాహ్నం లోపు పూర్తి అయ్యే అవకాశం ఉంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇటు ఎన్నికల అధికారులు అటు పోలీస్ అధికారులు పూర్తి బందోబస్తు నిర్వహించనున్నారు. సాయంత్రం లోగా ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు అధికారికంగా వెల్లడి కానుంది.





# కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరి విడనాడాలి..తాళ్లపల్లి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు ఆధ్వర్యంలో గురువారం సమ్మె నిర్వహించారు.కేంద్రప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అన్ని బ్యాంకులను బంద్ చేసారు.నిరసన లో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాయడానికి ప్రయత్నిస్తుందని రైతులు కూలీల పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొస్తున్నటువంటి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ,మహాత్మ గాంధీజాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పథకాన్ని పేరుని యధాతథంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని . ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, బోయినపల్లి శ్రీనివాసరావు అన్నారావు వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి నల్లమోతు నరేష్ భూక్య నారాయణ,రాంబాబు కంపసాటి సత్యనారాయణ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
శ్రీ రాజా సాయి మందిరం విఎం బంజర్ ఆధ్వర్యంలో జన్నారెడ్డి విజయ జ్ఞాపకార్థం పెనుబల్లి మండలంలోని విఎం బంజర్ జెడ్పిహెచ్ హైస్కూల్లో 14వ తేదీ శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. మమతా జనరల్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం వారిచే అన్ని రకముల కంటి జబ్బులకు ఉచితంగా వైద్యం చేసి మందులు పంపిణీ చేయబడును. అవసరమైన వారికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని పెనుపల్లి మండల ప్రజలు వినియోగించుకోవాలని శ్రీ రాజ సాయి మందిర చారిటబుల్ ట్రస్ట్ వి ఎం బంజర్ చైర్మన్ నీలాలకు ఉమారాణి, చెన్నారెడ్డి నరసింహారెడ్డి తెలియజేశారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రత

**-సత్తుపల్లి మున్సిపల్ ఓట్ల లెక్కింపు కోసం పటిష్ట చర్యలు**
**చేపట్టిన ఏ సి పి వసుంధర యాదవ్ ఐ పి ఎస్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రశాంతంగా, పారద ర్శకంగా ఉండేలా గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. అన్ని కౌంటింగ్ కేంద్రాలు మరియు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24x7 పోలీసు నిఘాతో మూడు అంచెల భద్రతా వ్యవస్థ అమలులో ఉంది.కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, ఇంక్, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు ఇతర అనధికార వస్తువులు ఖచ్చితంగా నిషేధించబడ్డాయి . చెల్లుబాటు అయ్యే ఐ డి కార్డులు కలిగిన అధీకృత సిబ్బంది , ఆమోదించబడిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం అనుమతి ఉంటుంది.ట్రాఫిక్ మళ్లింపులు , ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయబడ్డాయి. మోడల్ ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, కౌంటింగ్ కేంద్రాల దగ్గర సమావేశాలు, నినాదాలు లేదా ఏదైనా ఆటంకం అనుమతించబడదు అని ఉల్లంఘనలపై కఠినమైన చర్యలు తీసుకుంటారు అని తెలియజేశారు.

# పాత జీ.ఓ ప్రకారమే జర్నలిస్టులకు అక్రెడిటేషన్స్ ఇస్తాం

**: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జర్నలిస్టులకు పాత జీ.ఓ ప్రకారమే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో మంత్రి పొంగులేటిని టీయూడబ్ల్యూజే నేతలు, కేబుల్ చానెల్స్ జర్నలిస్టుల జేఏసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జీ.ఓ 252, జీ.ఓ 103లో కేబుల్ ఛానల్స్ కు అక్రెడిటేషన్స్ జారీ విషయంలో అన్యాయం జరిగిన విషయాన్ని మంత్రికి వివరించారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత జీ.ఓ ప్రకారమే జర్నలిస్టుకు అక్రెడిటేషన్స్ ఇస్తామని స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, తెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, సిటీ కేబుల్ ఎం.డి శివరామ కృష్ణ, ఎం.ఎస్ ఓ సంఘం నాయకులు వంగా శ్రీనివాస్ రెడ్డి, కేబుల్ చానెల్స్ జేఏసీ నాయకులు కడకంచి వెంకటేష్, హెచ్ వి.చలపతి, దేవేందర్, అరవింద్, బ్రహ్మం, రాజేష్ తదితరులు ఉన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం....




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె మండలంలో విజయవంతం అయింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పతల ఏడుకొండలు, మండల నాయకులు జంగిలి వెంకటరత్నం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించి మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా ఉంటూ 29 కార్మిక చట్టాలు రద్దు చేయటం దురదృష్టకరమన్నారు. విద్యుత్ సవరణ 2025 చట్టం వెంటనే రద్దు చేయాలని , ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టకూడదని, విద్యుత్ ప్రైవేటీకరణ వెంటనే ఆపు చేయాలని, కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ 45 రోజుల్లో పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగాలని, కొత్త పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భారతీ, శ్రీదేవి, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. కళాశాలలో ప్రకృతి వైజ్ఞానిక అవగాహనా సదస్సు





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ప్రకృతిని కాపాడడం ప్రతి పౌరుని బాధ్యత అని ప్రజాగాయకుడు, కవి, పాటల రచయిత కాళోజీ సాహిత్య పురస్కార గ్రహీత డా॥ జయరాజ్ అభిప్రాయపడ్డారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రకృతి వైజ్ఞానిక అవగాహనా సదస్సు లో జయరాజ్ అతిథి గా హాజరై మాట్లాడారు .ప్లాస్టిక్ వస్తువుల వాడకం ప్రకృతిని హరిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఎన్నో జీవరాసులు కాలగర్భంలో కలిసిపోవడానికి ప్లాస్టిక్,హానికారక రసాయనాలతో తయారు చేసిన వస్తువులే కారణమని తెలుపుతూ ప్లాస్టిక్ నివారణకు సదస్సులోని విద్యార్థులతో ప్రతిజ్ఞను చేయించారు. ప్రకృతి పట్ల పౌరులు సామాజిక స్పృహను కలిగి తమవంతు బాధ్యతగా నిబద్ధతను కలిగి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ పరికరాల ద్వారా రేడియేషన్, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ వంటివి ప్రకృతిని, ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయని, ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చినప్పటికి ప్రజలు వారి జీవన శైలిని మార్చుకోనిదే ప్రకృతిని కాపాడలేమని అభిప్రాయపడ్డారు. విజ్ఞాదర్శిని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఒకవైపు గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా బ్యాటరీ వాహనాలను వినియోగిస్తున్నప్పటికీ కృత్రిమ మేధ వల్ల ప్రకృతిలోని వనరులను నష్టపరుస్తున్నామని తెలిపారు.మానవ తప్పిదాలు, వారి వ్యక్తిగత అలవాట్లు కూడా ప్రకృతిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సామాజిక భాధ్యత కలిగి ఉండాలని కోరారు. అనంతరం ప్రజాగాయకుడు పాగి వెంకన్న నిర్వహించిన ఆటాపాట అలరించి ఆలోచింపజేసాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డి. నాగరాజు, ప్రకృతి ప్రేమికులు, ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కేవైసీ పై అవగాహన...




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం ఫైనాన్షియల్ లిటర్స్ వీక్ 2026 లో భాగంగా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం దమ్మపేట కౌన్సిలర్ కే ప్రమీల ఆధ్వర్యంలో కేవైసీ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె కేవైసీ, సికెవై, రి కేవైసీ, ప్రాముఖ్యత వివరించారు. ప్రతి ఖాతాదారుడు తప్పనిసరిగా బ్యాంకులో కేవైసీ చేయించుకోవాలని, అలా చేయించు కోవడం వలన వివరాలు నవీకరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం నాగభూషణం ఉపసర్పంచ్ వేముల నరేష్ బాబు పంచాయతీ కార్యదర్శి నరేష్, పలు బ్యాంకుల సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు ఎస్జిపిఏటి సంఘీభావం

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

కార్మిక, కర్షక, ఉద్యోగ, పెన్షనర్ల హక్కులు కాలరాసే చట్టాలు రద్దుచేయాలని జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం జరుగుతున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు ఎస్జిపిఏటి మద్దతుగా నిలిచింది.కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని, పాత పెన్షన్ విధానం అమలుచేయాలని, రైతాంగాన్ని దెబ్బతీసే విత్తనబిల్లు, విద్యుత్ సవరణబిల్లు తదితర బిల్లులు రద్దుచేయాలని జాతీయ కార్మిక సంఘాలు ఆందోళన బాట పట్టగా బాసటగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కృషిభవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. పెన్షనర్ల సంఘీభావ ర్యాలీకి ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ నాయకత్వం వహించగా, ర్యాలీ లో పెదమళ్ళసత్యనారాయణ, కొలికొండశరత్ బాబు, ఊడుగువెంకటేశ్వర్లు, ప్రసాదరావు, నాగప్రసాద్, సుధాకర్, హుస్సేన్, యం రామారావు,అశోక్ కుమార్,వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.




# స్ట్రాంగ్ రూమ్ సెంటర్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్



ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ఎదులాపురం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ / స్ట్రాంగ్ రూమ్ ను అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు సందర్శించి భద్రత ఏర్పాట్లనుపరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ కు రక్షణ కల్పిస్తున్న ఆర్మూర్ ఫోర్స్ గార్డు ను తనిఖీ చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.



# మహాశివరాత్రి జాతరకు ఆహ్వానం

– ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు..



అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రమైన ప్రముఖశైవక్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతర మహోత్సవాలకు ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఆయన ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు జరిగే జాతర ఆహ్వాన పత్రికలను గురువారం పలువురికి అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ కు అందజేసి 15వ తారీకు రాత్రి జరిగే స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అబ్బుగూడెం సర్పంచ్ కూరం రాము, ఉపసర్పంచ్ కర్రి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరరావుకు అందజేసి జాతరకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కావ్య హాస్పిటల్స్ 4వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ ఖమ్మం పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ లో ఉన్న కావ్య హాస్పిటల్ నాలుగోవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు . దీని సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు . వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు . సుమారుగా 150 మంది పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకుని విజయవంతం చేశారు . కావ్య హాస్పటలను ఇంతగా ఆదరించినందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . అత్యాధునిక వైద్యం అతి తక్కువ ధరలకే యావత్ ప్రజానీకానికి అందజేయడమే లక్ష్యం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సీఈవో డాక్టర్ కావ్య యలమూడి , చైర్మన్ రవీందర్ యలమూడి , ప్రాసున్న పారుపల్లి , నామ సాయిరాం మరియు సిబ్బంది పాల్గొన్నారు .0ఙ